పేదల ఆత్మగౌరవం నిలబెట్టడానికే సంక్షేమ పథకాలు

- మేలు జరిగిన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రికి అండగా నిలవాలి
- రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ పిలుపు
- గుర్లలో ఆసరా సంబరాలను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర - గుర్ల : మహిళలు, పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారు గర్వంగా తలెత్తుకొనేలా చేయడానికే ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ పథకాల ద్వారా మేలు జరిగిన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రికి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. గుర్ల మండలంలో ఆసరా సంబ రాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, పారదర్శకతతో కూడిన పరిపాలనను.అందిస్తున్నామని అన్నారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ, ఎటువంటి సిఫార్సులు, లంచాలకు తావులేకుండా నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. చెప్పింది చేస్తామని, చేసిందే చెప్పుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ ఇంటికీ మేలు చేశామని, మీకు మేలు జరిగిందని భావిస్తే తమ ప్రభుత్వానికి అండగా నిలివాలని ఆయన కోరారు. ఆసరా, చేయూత తదితర పథకాల ద్వారా మహిళల ఆత్మగౌరవం రెట్టింపయ్యిందని చెప్పారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచాలని, సగౌరవంగా తలెత్తు కోవాలన్ని గొప్ప లక్ష్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివారు ఒక్కరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. ఇంత ధైర్యంగా ప్రజలను అడగగలిగే పాలన తాము అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ ఊరికి త్రాగునీరు, సాగునీరు, రహదారులు, బడి, గుడి, వైద్యం అందించా లన్నది తమ లక్ష్యమని చెప్పారు. ప్రజల సంక్షేమం, వారి ఆరోగ్యం కోసం నిరంతరం తపన పడే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం కోసం వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలబడాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తన పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటూ సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. మహిళలను రుణభారం నుంచి విముక్తి చేసేందుకు అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద ఇప్పటికే మూడు విడతలుగా చెల్లించడం జరిగిందని, నాలుగో విడత క్రింద గుర్ల మండలంలో సుమారు 13వేల 707 మందికి రూ.8.76 కోట్ల రూపా యలను విడుదల చేయడం జరుగుతోందని తెలిపారు. మహిళల సంతోషమే ముఖ్యంగా అన్నిట్లో వారికే అగ్ర తాంబూలం ఇస్తున్నారని చెప్పారు. పేద ప్రజలకు ఇంగ్లీషు మీడియం చదువుల కల నెరవేర్చడమే కాకుండా, వారు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని తెలిపారు. గుర్ల మండలంలో ఇంటింటికీ త్రాగునీరు, పంట పొలాలకు సాగునీరును అందించామని చెప్పారు. మిగిలిన ప్రాంతానికి కూడా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా సాగునీరు అందించేందుకు ప్రణాళికను అమలు చేస్తున్నామని చెప్పారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి బొత్స సత్యనారాయణకు దక్కుతుందని అన్నారు. ఎంపిపి పొట్నూరు ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పొట్నూరు సన్యాసినాయుడు,కె.వి సూర్య నారాయణరాజు,, జెడ్‌పిటిసి శీర అప్పల నాయుడు, మండల సమాఖ్య అధ్యక్షురాలు సన్యా సమ్మ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు, జిల్లా పశుగణాభివృద్ధి ఛైర్మన్ బి.బంగారు నాయుడు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, ఆర్‌డిఓ బి.శాంతకుమారి, ఎంపిడిఓ కల్యాణి, తాశిల్దార్ పద్మావతి, ఎపిఎం నారాయణ రావు, పార్టీ నాయకులు బొత్స సందీప్, రెడ్డి మురళీధర్, వలిరెడ్డి శ్రీనివాసరావు, టి.తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. మహిళా సంఘాలకు ఆసరా చెక్కును అందజేశారు.

రూ. 41.30 కోట్లు ఆసరా నిధులు విడుదల

ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లి మర్ల మండలం, నగరపంచాయతీలో డ్వాక్రా సంఘా లకు రూ.41.30 కోట్లు ఆసరా పథకం ద్వారా లబ్ధిపొందినట్లు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వెల్లడించారు. నెల్లిమర్ల థామస్ పేట మైదానంలో మంగళవారం ఆసరా బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెను మత్స సురేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి అక్క చెల్లెమ్మకి పెద్దన్నయ్యగా ఆసరా నిలిచారని చెప్పారు. మహిళల పేరిట ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపిని ఆదరించాలని కోరారు. కార్య క్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అంధవరపు సూరిబాబు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, చైర్ పర్సన్ బంగారు సరోజిని, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, మండల, నగరపంచాయతీ వైసిపి అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, చిక్కాల సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, మెప్మాపీడీ సుధాకరరావు, సర్పంచులు, ఎంపీ టీసిలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అక్కచెల్లమ్మలకు ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - తెర్లాం : మండల కేంద్రంలో ప్రజాసంకల్ప పాదయాత్రలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు వై.యస్.ఆర్.ఆసరా పథకాన్ని అమలు చేసి మహిళకు ఆర్థిక భరోసా కల్పించారని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు అన్నారు. సోమవారం తెర్లాం మండల కేంద్రంలో నిర్వహించిన వై.ఎస్.ఆర్ ఆసరా 4వ విడత సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అనేక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. బొబ్బిలి నియోజకవర్గంలో గల 4432 సంఘాల్లో 53184 మంది అక్క చెల్లెమ్మలకు గాను 70 కోట్ల 85 లక్షల రూపాయలు వైయస్సార్ ఆసరా నాలుగో విడత నిధులు విడుదల చేయడం జరిగిందని అదేవిధంగా తెర్లాం మండలానికి వైయస్సార్ ఆసరా పథకం ద్వారా 1142 మహిళా సంఘాల్లో 13704 మంది అక్కచెల్లెమ్మలకు గాను ఐదు కోట్ల 89 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో మహిలందరూ సీఎం జగన్ గారిని ఆశీర్వదించి మళ్ళీ ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సావిత్రి, ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, జడ్పీటీసీ లుర్దు, ఎఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు చెపేన సత్యనారాయణ,పెనుమత్స రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు, మండల యువజన విభాగం అధ్యక్షుడు మదాసు శేషగిరి, వైసీపీ నాయకులు బొమ్మి అప్పలనాయుడు,మర్రాపు జగన్నాథం, గర్బాపు రామారావు, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - గరివిడి : మండలంలో అన్ని పంచాయతీలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 17వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డ్వామా పిడి జి.పరమేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2022-23 సంబంధిత ఉపాధిహామీ పనులు రికార్డులు అన్ని తనిఖీ చేసి., మండలంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌లను తగు ప్రశ్నలు అడిగి., పరిష్కార మార్గాలకు సూచనలు తెలిపారు. మండలంలో 2022- 2023 ఏడాదికి సంబంధించి మండలంలో ఇప్పటివరకు సుమారుగా రూ. 25. 55 కోట్లు రూపాయలను ఖర్చు చేసినట్లు అధికారులు నివేదించారు. మండలంలో ఏ గ్రామంలో కూడా ఉపాధి హామీ పనులు అవకతవకులు జరిగినట్లు ఇప్పటివరకు నిర్ధారణ కాలేదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వర రావు., అంబుడ్స్ మెన్ అన్నపూర్ణదేవి. విజిలెన్స్ అధికారి వెంకటరావు. ఎస్.అచ్యుతారావు., (ఎస్ఆర్‌పి), మండల స్థాయి అధికారులు మరియు మండల స్థాయి నాయకులు, వివిధ గ్రామ పంచాయతీ సర్పంచులు, యం.పి.టి.సిలు సభ్యులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గున్నారు.

కోవిడ్‌తో ప్రాణాలు కోల్పోయిన వైద్యులుకి ఘన నివాళి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కోవిడ్ మహమ్మారి లో ప్రజలు ప్రాణాలు కాపాడి తమ ప్రాణాలు అర్పించిన వైద్యులు త్యాగాలు వెలకట్టలేనివి అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కర్‌రావు తెలిపారు. కోవిడ్ తో మృతి చెందిన వైద్యులు దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అప్న, గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్, పారా మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక ఐ.ఎం.ఎ హాల్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కర్ రావు పాల్గొని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్.అండ్.బీ మీదుగా జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకొని అక్కడ కోవిడ్ లో వైద్య సేవలు అందిస్తూ ప్రాణాలు కోల్పోయిన రవి కుమర్, భాస్కర్ రావు చిత్రపటాలు వద్ద పులదండలు వేసి నివాళులర్పించి, మౌనం పాటించారు. అనంతరం డి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారిలో ప్రజలు ప్రాణాలు కాపాడటంలో వైద్యులు పాత్ర మరువలేనిది అని తెలిపారు. అలాంటి సమయంలో కొన్ని వందల మంది వైద్యులు, సిబ్బంది ప్రాణాలు పోగొట్టుకున్నారు అని తెలిపారు. అలాంటివారి త్యాగాలు మారువలేనిది అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది వారిని స్మరించుకుని వారికి నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనంతరం ప్రముఖ వైద్యులు అశోక్ కుమర్, జె.సి.నాయుడు, వి.ఎస్.ప్రసాద్, ఎం.వెంకటేశ్వరావు, మధుకర్ మాట్లాడుతూ కోవిడ్ కాలంలో వైద్యులు చేసిన సేవలు వల్ల కొన్ని లక్షలు మంది ప్రజలు ప్రాణాలతో బయటపడ్డారు అని తెలిపారు. అలాంటి సమయం లో వైద్యులు కోవిడ్ సోకి తీవ్రంగా పోరాడి కొన్ని వందల మంది ప్రాణాలు కొల్పవడం బాధాకరం అని తెలిపారు. అలాంటివారిని స్మరించుకునేందుకు జనవరి 30 న వారి దినోత్సవం జరుపుకోవాలి అని ఐ. ఎం.ఏ. నిర్ణయం తీసుకున్న మేరకు కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంకి వైద్య సంఘాలు అన్ని సహకరించి ముందుకు వచ్చాయి అని తెలిపారు. ప్రజలు ప్రాణాలు కాపాడడం లో వైద్యులు ఎప్పుడు ముందు ఉంటారు అనే విషయం కోవిడ్ లో ప్రతి ఒక్కరికి అర్థం అయ్యింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, శ్రీకాంత్, పద్మ కుమారి, హేమంత్ మాధవ్, ప్రవీణ్, మురళి మోహన్, నర్సింగ్ విద్యార్థినిలు, సిబ్బంది తదితరులు పోల్గొన్నారు.

మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : అహింస సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన గొప్ప మహ నీయుడు మహాత్మా గాంధీ అని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి రోజున అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నా మన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణం గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే శంబంగి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్, జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాలి

డి.ఆర్.ఓ. ఎస్.డి. అనిత ఆదేశాలు



విశాలాంధ్ర - జయనగరం : బాలల స్నేహపూర్వక జిల్లాగా విజయనగరంను తీర్చిదిద్దాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత బాలల సంరక్షణ అధికారులను ఆదేశించారు. బాలల సంక్షేమ సమితి త్రైమాసిక సమీక్ష సమావేశం మంగళవారం డి.ఆర్.ఓ. అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. యీ సందర్భంగా బాలల సంక్షేమ సమితి కార్యక్రమాలను సమీక్షిస్తూ బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా సంరక్షణకు, రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాలల సంరక్షణ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించి నివేదికలను విధిగా సమర్పించాలని చెప్పారు. త్రైమాసిక సమీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించడంతోపాటు అనుబంధ విభాగాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రొబేషన్ అధికారి ఎం.శరత్, డి.సి.పి.ఓ. నాగరాజు, సిబ్బంది హాజరయ్యారు.

ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాసనం ధరించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రభుత్వ కార్యదర్శి (టిఆర్ అండ్ ఆర్బీ), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యిచ్చిన ఆదేశాల ప్రకారం, ద్విచక్ర వాహన దారులందరూ విధిగా ఐఎస్ఐ ఆమోదం పొందిన మార్క్ తో కలిగిన శిరస్త్రాసాసనం (హెల్మెట్)ను మాత్రమే ధరించి వాహనాన్ని నడపవలసింధిగా జిల్లా రవాణా శాఖ అధికారి సి. మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఐఎస్ఐ ఆమోదం పొందిన మార్క్ తో కలిగిన శిరస్త్రాసాసనం (హెల్మెట్)ను ధరించకుండా, ఎటువంటి హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపి జిల్లా రవాణాశాఖ, పోలీస్ శాఖ చేయు తనిఖీలలో పట్టుబడినచో అపరాధ రుసుములను విధించడమే కాకుండా మోటారు వాహన చట్టం ప్రకారం తగు చర్య తీసుకోన బడునని జిల్లాలోని ద్విచక్ర వాహనదారులందరికీ తెలియ చేశారు. అదే విధంగా జిల్లాలోని వెండర్స్, వెహికల్ డీలర్లు ఐఎస్ఐ ఆమోదం (మార్క్) లేని శిరస్త్రాసాసనం (హెల్మెట్)లను విక్రయించి నచో జిల్లా రవాణా శాఖ, పోలీస్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి చట్టరీత్యా తగుచర్య తీసుకో నబడునని మరియు ఆ షోరూం మరియు వెండర్స్ షాపులను సీజ్ చేయబడునని హెచ్చరించారు.

ఐటీడీఏ ఆధ్వర్యంలో అడ్వెంచర్ పార్కు ఏర్పాటు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం , గుమ్మలక్ష్మీపురం కి సమీపంలో ఎస్ కె.పాడు దగ్గర కల్చరల్ అండ్ అడ్వెంచర్ పార్కును ఐటిడిఏ పార్వతీపురం ఏర్పాటు చేయడం జరిగింది. కల్చరల్ అండ్ అడ్వెంచర్ పార్కు సుందరీకరణ పనులను ప్రాజెక్టు అధికారి ఎప్పటికప్పుడు పరిశీలించి పనులు పూర్తి చేసి సిద్ధం చేశారు. కల్చరల్ అండ్ అడ్వెంచర్ పార్కు మంగళవారం కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ప్రారంభించారు. అనంతరం పార్కులో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పుష్పశ్రీవాణి మాట్లాడుతూ పర్యాటకులకు మరపురాని అనుభూతి కలుగుతుందని, ఇక్కడ ఉన్న గిరిజనులకు ఉపాధి అవకాశాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓసి.విష్ణు చరణ్, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారి జె శాంతిశ్వరరావు, ఏ.అప్పారావు ఎంపీపీ దీనమయ్య, జడ్పిటిసి రాధిక, ఎమ్మార్వో రాములమ్మ, సర్పంచ్ స్రవంతి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ పురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - సీతానగరం : సీతానగరం కెఎస్ఆర్ పురంలో జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్-2) కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు మంగళవారం తనిఖీ చేశారు. ప్రతీ కౌంటర్ వద్ద వైద్య సేవలు వినియోగించు కున్న వారి ఆరోగ్య వివరాలు, నిర్వహించిన పరీక్షలు, వారికి అందజేసిన చికిత్స వివరాలపై ఆరా తీసి నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. స్పాట్ సర్వే ద్వారా అక్కడ శిబిరంలో కొత్తగా ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని ఎంతమందిని గుర్తించారో ఆరా తీశారు. జెఎఎస్ కార్యక్రమంలో ఉన్న అన్ని శాఖల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల్లో ప్రజలు పూర్తి స్థాయిలో వైద్య సేవలు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. వైద్యులు సూచించిన రిఫరల్స్ కు దిశా నిర్దేశనం చేసి సంబంధిత ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందేలా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పిఎస్ ప్రభుతేజ, ఈఓపిఆర్డి కెకె కుమారవర్మ, హెచ్ఎం శ్రీదేవి, ఎంపిటిసి యాళ్ళ వెంకటరమణ, స్పెషలిస్ట్ వైద్యులు, పంచాయతీ సెక్రటరీ బి. కామేశ్వరరావు, ఈఓ సూర్యనారాయణ, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని రంగమ్మపేట సచివాలయంపరిదిలో కోట సీతారాంపురం గ్రామంలో మంగళవారం జరిగిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చిందని ఎంపిడిఒ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మలు తెలిపారు. పెదంకలం వైద్యులు రాధాకాంత్, ప్రభుతేజా స్పెషలిస్ట్ వైద్యులు దాసరి పవన్, నంగిరెడ్డి పవన్ లు తనిఖీలు నిర్వహించారు.200మందికి పైగా రోగులకు తనిఖీలు చేపట్టామని వైద్యులు తెలిపారు.కొంతమందిని రిఫర్ చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉడమల కృష్ణమూర్తి, ఎంపీటీసీ యాళ్ల అరుణకుమారి వెంకటరమణ, పాటశాల హెచ్ ఎం చుక్క శ్రీదేవి, పెదంకలం స్టాఫ్ సూర్యనారాయణ, గోపాలరావు, వరలక్ష్మి,దివ్య,శాంతమ్మ,వెంకటేష్, సెక్రటరీలు కామేశ్వరరావు,రోహిణీ, విఆర్ఓ ఉదయ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,వివిధ సచివాలయంల సిబ్బంది,వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వైద్యశిబిరాన్ని సందర్శించి కార్యక్రమనిర్వాహణ గూర్చి అడిగితెలుసుకున్నారు.

400 మంది డ్రైవర్లకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - బెలగాం : రహదారి భద్రతా మాసోత్సవాలు, 2024 భాగంగా, రాష్ట్ర రవాణాశాఖ కమీషనరు, విజయవాడ వారి ఆదేశాల ప్రకారం మంగళ వారం పార్వతీపురం మన్యం జిల్లా రవాణా శాఖాది కారి సి. మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో 400 మంది డ్రైవర్లకు (ఆటో డ్రైవర్లు, మేక్సీ కాబ్ డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు) జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో ఎఎంవిఐలు ఎం.శశి కుమార్, జి. సత్యన్నారాయణ, ఎఎంవిఐలు వాహన డ్రైవర్లకు ఆరోగ్యం, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ ప్రమాదాలు, అధిక ప్రయాణీకులతో ప్రయాణం, హెల్మెట్ ధారణ, అధిక వేగం, యితర రహదారి భద్రతపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారికి నేత్ర పరీక్షలు, బిపి, షుగరు పరీక్షలు, శారీరక ధృడ పరీక్షలు నిర్వహించి వాటికి సంబంధిన మందులను మందులను ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్స్, హోం గార్డ్స్, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాన్ని సందర్శన చేసిన ఎంపీడీఓ ప్రసాద్

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని జోగమ్మపేట సాంఘీక సంక్షేమశాఖ గురుకులాన్ని ఎంపిడిఒ ఎంఎల్ఎన్ ప్రసాద్ సోమవారం సందర్శన చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయనను జోగమ్మపేట గురు కులానికి స్పెషల్ ఆఫీసర్‌గా ప్రతీ వారం సందర్శన చేస్తూ పదోతరగతి విద్యార్థులకు పరీక్షలపై పలు సూచనలు సలహాలను తెలిపారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లలు రాస్తున్న పరీక్షలను పరిశీలించి, ప్రతీ ఒక్కరూ బాగా చదివాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులకు పులిహోరా పంపిణీ

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో శంబర గ్రామంలో శ్రీశ్రీశ్రీ సంబరపోలమాంబ అమ్మవారి జాతర రెండవ వారం మంగళవారం సందర్భంగా జనసేన పార్టీ సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు మక్కువ మండల నాయకులు గేదెల రిషి వర్ధన్ ఆధ్వర్యంలో పులిహెూర ప్యాకెట్స్ మరియు వాటర్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు వెంపడాపు సుగుణేశ్వరరావు. బోను పాపారావు పాల్గొన్నారు.

రెండో వారం పోలమాంబ జాతర

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతిపురం మక్కువ మండలంలో సంబర గ్రామంలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఆరాధ్య దేవత శ్రీ శ్రీ సంబర పోలమాంబ జాతర సందర్భంగా రెండో మంగళవారం భక్తులు కిటకిటలాడారు భక్తుల సంఖ్య పెరిగింది ఈ సంబర జాతర సందర్భంగా తెలుగుదేశం పార్టీ పోలేట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని పత్రిక విలేకరులకు ఇలా చెప్పారు వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అభివృద్ధి లేదని ఇది ఒక సైకో పాలనని వచ్చే ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ గెలుపని ఆమె తెలిపారు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి లేదు జాబ్ క్యాలెండర్ అన్నారు అది లేదు ఈ వ్యవస్థలో బాగోలేదనిమార్పు లేదని ఈ విధంగా తెలిపారు వచ్చే ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ గెలుపు విజయం తర్వాత అభివృద్ధి ఎన్నెన్నో పథకాలు బాబు వస్తే జాబు వస్తుంది అని అన్నా తెలుగుదేశం పార్టీ ఈ పరిపాలన అభివృద్ధి వస్తుందని తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న 20 మద్యం సీసాలను స్వాధీనం

విశాలాంధ్ర - రామభద్రపురం : అక్రమంగా తరలిస్తున్న 20 మద్యం సీసాలను పట్టుకొని సీజ్ చేశమని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 26వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం భూ సాయవలస గ్రామానికి చెందిన ఒక వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ పై వస్తుండగా వాహనాల తనిఖీల్లో భాగంగా నరసాపురం జంక్షన్ వద్ద తనిఖీ చేసామన్నారు. ఈ తనిఖీలలో భాగంగా ఆయన వద్ద అక్రమంగా 20 మద్యం సీసాలు పట్టు పడ్డాయని అన్నారు. అతను పై కేసు నమోదు చేసి టీవీఎస్ ఎక్సెల్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలి పారు. అలాగే అక్రమంగా నాటు సారా తరలించిన మద్యం బాటిల్ లు తరలించిన కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీపీ రవణమ్మ అధ్యక్షతన సర్వసభ్యసమావేశం

విశాలాంధ్ర - సీతానగరం : మండలపరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నాడు ఎంపిపి బలగ రవణమ్మ శ్రీరాములు నాయుడు అధ్యక్షతన జరిగింది. పలు శాఖల అధికారులు వారి శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. బూర్జ లైన్ మెన్ తీరుపై సర్పంచ్ జి. దాసు ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యుత్ శాఖ, ఐసిడిఎస్ శాఖల పనితీరుపై సర్పంచులు, ఎంపిటిసిలు ప్రశ్నల వర్షం కురిపించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కె. కుమార్ వర్మ, జెడ్పీటిసి బాబ్జి, ఎఓ అవినాష్, ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణ, మండల ఇంజనీరింగ్ అధికారి గంట చంద్రమౌళి, ఆర్ అండ్ బి జెఈ రామ్మోహనరావు, ఆర్ డబ్ల్యుఎస్ జెఈ పవన్ కుమార్, సీతానగరం డాక్టరు పి. పావని, పశువైద్య అధికారి డాక్టర్ రామారావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మ, వెలుగు ఎపిఎం శ్రీరాములునాయుడు, హౌసింగ్ జెఈ జానకీరామ్, సిహెచ్ఓ రమణ, ఎంపిటిసిలు, సర్పంచ్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జాతిపిత మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మౌనం పాటించారు.

అంధత్వం శరీరానికే గాని మనసుకు కాదు అని నిరూపించిన యువకుడు

విశాలాంధ్ర - బెలగాం : అంధత్వం శరీరానికే గాని మనసుకు కాదు అని యువకుడు నిరూపించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పార్వతీపురం మన్యం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆప్ష గ్రూప్ వారి సేవా కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో కొమరాడ మండలం కుంతేసు పంచాయతీ గౌరిలిమా గ్రామానికి చెందిన గర్భిణీ ఎం. పారమ్మ అనే గిరిజన మహిళ కి ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని నొత్త చిన్న రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ మెంబరైన తాడ్డి రమేష్ రిటైర్డ్ ఆర్మీకి తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి తన స్నేహితుడైన చెక్కా విజయ్ కుమార్ కి తెలుపగా విజయ్ కుమార్ అంధుడైనా అందత్వం శరీరానికి కానీ మనసుకు కాదని నిరూపించి ఆ మహనీయుడు చూపు లేకపోయినా పెద్ద మనసుతో చెప్పిన వెంటనే తాను రక్తదానం చేసి ప్రాణదానం చేశారు. జిల్లా ఆసుపత్రిలో ఆయన రక్తదానం చేస్తున్న సమయంలో ఎంతో మంది యువకులు అది చూసి ఇటువంటి పరిస్థితుల్లో కూడా ఆయన చేసిన రక్తదానం మహోన్నతమైనదిగా అక్కడే అతనికి అభినందనలు తెలియజేశారు. ఇది ఆయన రెండోసారి రక్తదానం. పేషెంట్ కుటుంబ సభ్యులు బంధువులు రక్తదాత కు ప్రత్యేకమైన అభినందనలు కృతజ్ఞతలు తెలుపుకొని ఆయన చేసిన ఈ సహాయాన్ని జీవితంలో ఎప్పటికీ మర్చి పోలేమన్నారు. అన్ని విధాలుగా ఎంతో ఆరోగ్యంగా ఉండి కూడా ఎవరూ రక్తదానం చేయని ఈ కాలంలో ఆయన రక్త దానం చేయడం చాలా గొప్ప విషయం మానవత్వానికి మరో రూపం అని కొనియాడారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. మంచిపల్లి శ్రీరాములు, సెక్రెటరీ బి.ఎన్.బి రావు కమిటీ సభ్యులందరూ రక్తదాతకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. రక్తదానానికి కోఆర్డినేషన్ చేసిన తాడ్డి రమేష్, నొత్త చిన్నకు, ఎల్లవేళలా రక్తదాన సమయంలో అన్ని విధాలుగా సహకరిస్తున్న జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మజ్జి మధు, నాయక్ కు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ రాజేష్

విశాలాంధ్ర - సీతానగరం : వాహనదారులు అన్నిరకాల ధృవీకరణ పత్రాలను కలిగి ఉండి, హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని ఎస్ఐ ఎం. రాజేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని మరిపివలస గ్రామానికి దగ్గరలో రాష్ట్రీయ రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టారు. ధృవీకరణపత్రాలు లేనివారికి అపరాధ రుసుం వేసినట్లు (ఈచలానా) తెలిపారు. వాహదారులు రోడ్డు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. అతివేగంగా డ్రైవింగ్ చేసుకొని వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇవ్వ వద్దని సూచించారు. ఆటోలో నిర్ణీత ప్రయాణికులతో ప్రయాణం చేయాలని కోరారు. మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓపెన్ డ్రింకింగ్ చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

మోసకారి జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలి

భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మోసకారి జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. గొంప క్రిష్ణ కార్యాలయం నుంచి కొట్టాం, రేవళ్లపాలెం, బందారువానిపాలెం, సీతారాంపురం, గోపాల పల్లి గ్రామం వరకు 200 మందితో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గోపాలపల్లి గ్రామంలో గొంప క్రిష్ణ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు ప్రజలకు పెనుభారంగా మారాయని మండిపడ్డారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటి నుండి పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూనే ఉన్నారన్నారు. మూడేళ్లలో ఆరు సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నిత్యావసరాల ధరలను మూడింతలు పెంచి సామాన్యులు ఏమి కొనలేని దుస్థితికి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి సుపరిపాలన ఎలా ఉంటుందో చూపిస్తానని జగన్ ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పిన మాటని, ఆ మాటను పక్కన పెడితే జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న వింత నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాల తీరు, పాలనా విధానం చూస్తుంటే రాష్ట్రంలో ఎవరూ బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు మోసం చేశాడని క్రిష్ణ ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో అనుభ వజ్ఞులైన నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ), ఆదారి రమేష్ (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు (ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), కోరుకొండ శ్రీను (వసి మాజీ సర్పంచ్), గనివాడ సన్యాసి నాయుడు (వినాయకపల్లి సర్పంచ్), ఇందుకూరి శ్రీనిరాజు (రాజిపేట సీనియర్ నాయకులు), మతల ఎర్రినాయుడు (మాజీ ఎంపీటీసీ -పెదకండేపల్లి), అప్పలసత్యం (మాజీ సర్పంచ్ -రేవళ్లపాళెం), నాయుడు (వీరభద్రపేట మాజీ సర్పంచ్) , అప్పలనాయుడు (కొట్యాడ సీనియర్ నాయకులు), కిలపర్తి హరి (ఐటీడీపీ అధ్యక్షులు- ఎస్.కోట), బంగారునాయుడు (సీతమ్మపేట సీనియర్ నాయుకులు), బొబ్బిలి అప్పారావు ((గ్రామ పార్టీ అధ్యక్షులు-కృష్టాపురం), త్రినాద్ ((గ్రామ పార్టీ ప్రెసిడెంట్-మామిడిపల్లి), మోపాడా అప్పారావు, శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర : దత్తిరాజేరు : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం 2024 సంవత్సరం క్యాలెండర్ ను ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పల నాయుడు, గజపతినగరం తాలూకా యూనిట్ అధ్యక్షులు గేదెల నాగేశ్వరరావు కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పల నాయుడు, మిత్తిరెడ్డి రమేష్,ఏ ఓ శివాజీ, జూనియర్ అసిస్టెంట్ సాయి సుమంత్, టైపిస్ట్ సత్యనారాయణ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎం గోదాం కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెలవారీ తనిఖీల్లో భాగంగా నెల్లిమర్లలోని జిల్లా స్థాయి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచే గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. భవనంలోని షట్టర్లకు వేసిన సీళ్లను పరిశీలించారు. సి.సి.టివి మోనిటర్లను పరిశీలించి లోపల వున్న ఇ.వి.ఎం. యంత్రాల పరిస్థితిని తెలుసుకున్నారు. సిసిటివిలకు సంబంధించి ఎక్కువ రోజుల ఫీడ్ అవసరం వుంటుందని, అందువల్ల అదనపు స్టోరేజీకోసం హార్డ్ డిస్కులు సిద్ధంచేసుకోవాలని ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీకాంత్‌కు సూచించారు. ఈ పర్యటనలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, నెల్లిమర్ల తహశీల్దార్ ధర్మరాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీకాంత్, డిప్యూటీ తహశీల్దార్ సూర్య పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - పార్వతీపురం/బలిజిపేట : బలిజిపేట మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత మంగళవారం పరిశీలించారు. పెద్దింపేట, గౌరీపురం, పలగర, బలిజిపేట, వెంగాపురం తదితర పాఠశాలల్లో గల పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రాంప్, ఫర్నిచర్, మరుగు దొడ్లు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అదేవిధంగా భవ నాలకు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని, పనుల న్నింటినీ యుద్ధ ప్రాతిపదికన చేయించి సిద్ధం చేయాలని ఎంఈఓ, డిప్యూటీ తాసిల్దార్లను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓ 1 సామల సింహాచలం, డిటి రమేష్ , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి విద్యుత్ సిబ్బంది ఆర్థిక సాయం

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలోని కొత్తల వీధికి చెందిన రెడ్డికోటరావు కొద్దిరోజుల క్రితం నెల్లిమర్ల మండలం గుషిణీ సచివాలయపరిధిలో జెయల్ఎంగా పనిచేస్తూ విద్యుత్‌షాక్ గురై మరణించారు. తమతో కలిసి పనిచేస్తున్న తోటీ ఉద్యోగి అకాల మరణం సిబ్బందిని తీవ్రంగా కలిచివేసింది. మృతుడు కోటరావు కుటుంబానికి ఆర్థిక సాయంగా డివిజన్‌కు చెందిన గుర్ల, విజయనగరంటౌన్‌లోని ఆరుసెక్షన్ల సిబ్బంది కలిసి మొత్తం రూ.65,500లను సేకరించారు. ఈ మొత్తాన్ని సోమవారం సాయంత్రం జామి వచ్చి కోటరావు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పరిశీలన

విశాలాంధ్ర - రామభద్రపురం : విశాలాంధ్ర మండల పరిధిలోని సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమలరావు అన్నారు. మంగళవారం రామభద్రపురం, తారాపురం, బూసాయ వలస గ్రామలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాలలో యువత ప్రజలు, ఐకమత్యంగా ఉండి ఎన్ని కలను సక్రమంగా జరుపుకోవాలని అన్నారు. అలాగే గ్రామాలలో నాటు సారా, మద్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే ముం దస్తుగా సమస్యత్మక గ్రామాలలో బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు

విశాలాంధ్ర - గజపతినగరం : రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టారని గజపతినగరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కేఏ నాయుడు అన్నారు మంగళవారం గజపతి నగరంలో విలేకరులతో మాట్లాడుతూ పలు కేసుల్లో చంద్రబాబు బెయిల్ ను రద్దు చేయాలని ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేయగా సుప్రీంకోర్టు తిరస్కరించింది అన్నారు విలువలు తెలిస్తే తక్షణమే సీఎం జగన్మోహన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో టిడిపి నాయకులు పివివి గోపాల రాజు బందారు బాలాజీ అట్టాడ లక్ష్మీనాయుడు ప్రదీప్ కుమార్ వేమలి చైతన్య బాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రామాయణ పారాయణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రీశ్రీశ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం. రింగు రోడ్డు వద్ద గత కొద్ది రోజు లుగా మహా సామ్రాజ్య పట్టాభిషేకం లో భాగంగా రామాయణ పారాయణ లక్ష్మీ హెూమం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ రామ నామ భజన మంగళవారం. సాయంత్రం స్వామి వారి కల్యాణం అనంతరం ప్రవచన కార్య్రకమం జరిగింది ఉపన్యాస కోకిల, మధుర వచస్వి ,ప్రవచన శిరోమణి, ప్రవచన చూడామణి, శ్రీ కృష్ణ తత్వ ప్రవచన రత్న, సుమధుర ఉపన్యాస సుదీమణి దా చూడామణి, హైదరాబాద్ వారు రామాయణంలోని బాల కాండలోని విశ్వా మిత్రులు వారు అను గ్రహించిన గంగానది విశిష్ట తను గురించి చక్కగా ప్రవచనం అందించారు. శ్రీ శ్రీనివాస సేవా సంఘం అధ్యక్షులు. పిళ్ళా విజయ కుమార్ కార్యదర్శి చెరుకూరి శ్రీధర్ సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత అద్భుతంగా జరుగుచున్నవి.

భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి

విశాలాంధ్ర - గజపతినగరం : భూ యాజమాన్య హక్కు చట్టం 2022 ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని కోరుతూ రెండవ రోజు మంగళ వారం న్యాయవాదులు సంఘం అధ్యక్షులు సూర్యారావు ఆధ్వర్యంలో న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అలాగే మాజీ మంత్రి జనసేన పిఏసి సభ్యులు పడాల అరుణ సిపిఎం నాయకులు రాకోటి రాములు న్యాయవాదులకు సంఘీభావం తెలిపారు ఈ దీక్ష లో న్యాయవాదులు రంభ హరినాధరావు పురుషోత్తమరావు జి.సూర్య నారాయణ రాంబాబు సాయి శేఖర్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో చదువుతున్న పిల్లల మీకు కనిపించరా

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం సరిపడా ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న విద్యార్థులు ఈ సందర్భంగా మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి బి రవి కుమార్ గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు సరిపడినంత ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఇంతవరకు ఖాళీగా ఉన్న డీఎస్సీ పోస్టులు భర్తీ చేయనందున పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేక నాణ్యమైన విద్యను విద్యార్థులు అందుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ తీసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హరికృష్ణ దుర్గాప్రసాద్ మణీ పాల్గొన్నారు

పది పుస్తకాల పరిచయం

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం పది పుస్తకాల పరిచయ సభ జరిగింది. అభ్యుదయ రచయిత ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభకు రత్నాల బాలకృష్ణ స్వాగతం పలికారు. ఇటీవల మృతి చెందిన దేవరాజు గోపాలకృష్ణ కి సంతాపం తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన అరసం జిల్లా అధ్రక్షులు జిఎస్ చలం పుస్తక రచయిత వి వెంకట రావును పరిచయం చేస్తూ ఆయన పఠనాసక్తి చాలా గొప్పదన్నారు. ప్రచారానికి దూరంగా సాహితీసేవచేయడం వెంకటరావు ప్రత్యేకతగా పేర్కొన్నారు. దొరకనినాణం, మారిపోయోరా కాలం, కుట్టుకథలు, సిరిమాను కథలు వంటి కథలు వెంకటరావు రాసారని తెలిపారు. విశ్వ సాహిత్యాన్నివెంకటరావు అధ్యయనం చేస్తున్నారనే విషయం ఆయన రాసిన పది పుస్తకాల పరిచయం వలన వెల్లడవుతుందని చలం అన్నారు.పది పుస్తకాలలో అంశాలను, విశేషాలను వక్తలు పిఎస్ శ్రీనివాసరావు, విఎంకె లక్షణరావు పరిచయం చేశారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా అప్పారావు నియామకం

విశాలాంధ్ర - జామి : జాతీయకాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షునిగా బోని అప్పారావు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరగడ రమేష్‌కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓకార్యక్రమంలో భాగంగా ఈ నిమయామకం ప్రకటించారు. బోని అప్పారావు మండల కేంద్రమైన జామికి చెందిన వారు. గతంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తగా సేవలు అందించారు. అన్ని వర్గాల ప్రజలతో సత్సంభందాలు కలిగిన అప్పారావు నియామకం పట్ల స్థానికంగా పలువురు హర్షం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా అప్పారావు మాట్లాడుతూ తనను నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు రమేష్‌కుమార్‌కు, రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మండలంలో బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

డంఖేషావలీ బాబా దర్గాను దర్శించుకున్న అవనాపు విక్రమ్

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం పట్టణంలోని కోట జంక్షన్ వద్ద గల హజరత్ సయ్యద్ డంఖేషావలీ బాబా దర్గాను శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ మంగళవారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారి 307 ముబారక్ ఉత్సవాల సందర్భంగా దర్గా దర్శనానికి వచ్చిన అవనాపు విక్రమ్ కు దర్గా వంశపారపర్య సేవకులు, ఖాదీమ్ షేక్ బహదూర్ (ఛోటా), దర్గా కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. దర్గా వద్ద జరిపిన ప్రత్యేక పూజల్లో అవనాపు విక్రమ్ తోపాటు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలు పాలిట వరం : వెంకటరమణ రాజు, వేణుగోపాలరావు

విశాలాంధ్ర - మెరకముడిదాం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలు పాలిట వరం అని మాజీ డిసిఎంఎస్ చైర్మన్, మండల వైసీపీ నాయకులు శిరువూరి వెంకటరమణ రాజు, తాడ్డి వేణుగోపాలరావులు అన్నారు. మంగళవారం నాడు సోమలింగాపురం పంచాయతీ మధురా గ్రామం అయిన గోపన్నవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం -2 జరిగింది. ఈ కార్యక్రమంను వెంకటరమణ రాజు, వేణుగోపాలరావు లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు వేణుగోపాలరావు, వెంకటరమణ రాజులు మాట్లాడుతూ పేదలు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినన్ని సంక్షేమ పథకాలు ఏ ఒక్క రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా అమలు చేయలేదన్నారు. రోగులు ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాలు ఏర్పాటు చేస్తూ 14 రకాలు వైద్యసేవలు అందించటం జరుగుతుందన్నారు. మొదట విడతలో వేలాదిమంది రోగులుకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాలు ద్వారా సేవలు అందించటం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండవ విడతగా వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి పేదలుకు వైద్య సేవలు అందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాలును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జగనన్న ఆరోగ్య వైద్యశిభిరానికి హాజరు అయిన రోగులుకు వైద్యాధికారులు పూజా,గోపీచంద్ లు వైద్య సేవలు అందిస్తూ ఉచితంగా రోగులుకు అవసరం అయిన మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిభిరానికి సుమారు 300 మంది వివిధ రోగాలుతో భాధపడుతున్న రోగులు హాజరు అయ్యారు. గోపన్నవలసలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరానికి ప్రజలు, రోగులు నుండి అనూహ్య స్పందన లభించింది. అనంతరం కంటి ఆపరేషన్ చేసుకున్న 96 మంది రోగులుకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డులును కూడా స్థానిక కుటుంబాలుకు పంపిణీ చేశారు.స్థానిక పాఠశాలలో చదువుతున్న 16 మంది 8వ తరగతి విద్యార్థులుకు ట్యాబ్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మాజీ ఆర్ఇసిఎస్ వైస్ చైర్మన్ శిరువూరి కృష్ణరాజు, సిహెచ్ఓ రామారావు, సర్పంచ్‌లు, ఎపిటిసిలు,వైద్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సెంచూరియన్‌లో కోర్సులు భేష్

విశాలాంధ్ర - నెల్లిమర్ల : సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో కోర్సులు చాలా బాగున్నాయని పలువురు వక్తలు చెప్పారు. విశాఖపట్నంనకు చెందిన పలువురు అధ్యాపకులు, వివిధ రంగాలకు చెందిన వారు మంగళవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సంద ర్శించారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు వారికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విశ్వవిద్యాలయంలో అమలు చేస్తోన్న కోర్సులు, ప్రయోగశాలలు తదితర వాటి గురించి వివరించారు. అనంతరం వారంతా బ్యాటరీతో నడిచే ఆటోల తయారీ యూనిట్, కుట్టు యంత్రాల యూనిట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పారా మెడికల్ కోర్సులకు సంబంధించిన ప్రయోగ శాలలను తిలకించారు. ప్రశాంతంగా విద్యార్థులు చదువుకునేందుకు అనుకూలమైన వాతావరణం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి డీన్ డాక్టర్ పీఎస్వీ రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీ డయోల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ దీపక్ కుమార్, కిశోర్ మోహన్ పాత్రో తోపాటు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సు విజయవంతం చేసిన యువనేత మోహన్ కుమార్‌కి ఘన సన్మానం

ముఖ్య అతిధిగా పల్సస్ గ్రూప్ అధినేత డాక్టర్ గేదెల శ్రీనిబాబు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర జాతీయ మానవ హక్కుల మండలి ప్రధాన కార్యదర్శి గంటెడా మోహన్ కుమార్ అధ్యక్షతన విజయనగరం జిల్లాలో వేలాది మంది రైతులతో రైతు ర్యాలీ నిర్వహించిన తర్వాత స్థానిక మెసోనిక్ టెంపుల్ ఫంక్షన్ హాల్ లో రైతులు అభివృద్ధి నే ధ్యేయంగా పల్సస్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర రైతు సదస్సు అంగ రంగ వైభావంగా జరిగింది. ఈ కార్యక్రమంకి వేలాది మంది రైతులు తరలి వచ్చారు.అధునాతన వ్యవసాయ పద్ధతుల పై రైతులకు ఆంధ్రప్రదేశ్ అంతట అవగాహన సదస్సులు నిర్వహణ మరియు రైతు పంటలకు గిట్టుబాటు ధరలు మరియు డిజిటలైజేషన్ ద్వారా దళారీ వ్యవస్థ నిర్మూలనకు ప్రణాళిక,వ్యవసాయ సంబంధ ఆహార సంబంధ పరిశ్రమల నెలకొల్పి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రైతు ర్యాలీ తరువాత సమావేశం జరిగింది. స్థానికులకు ఉపాధి కల్పించి మేధావలసల్ని తగ్గించి రైతులను సాంకేతిక వైపు ప్రోత్సహించి రైతు పిల్లలను స్థానికంగా ఉపాధి కల్పించడమే ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తూర్పుకాపు యువజన అధ్యక్షులు సేపేనా శ్రీనిబాబు, విజయనగరం అధ్యక్షులు రొంగలి రామారావు, మజ్జి అప్పారావు, బలగ మల్లేశ్వర రావు,బొత్స శ్రీను, రౌతు గోపి, మిర్తివాడ ప్రభాకర్, ఎల్ వి రాజశేఖం పాల్గొన్నారు.

పోలమాంబ జాతరకు పెరిగిన భక్తుల సంఖ్య

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో సంబర గ్రామ లో ఉత్తరాంధ్ర ఇలవేలుకు ఆరాధ్య దేవత శంబర పోలమాంబ అమ్మవారి మారు జాతరకు సందర్భంగా భక్తులు సంఖ్య పెరిగింది. యూ లైన్ లోకి పోయాయి జాతర తగిన ఏర్పాట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారి వివిఎస్ నారాయణ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. వనం గుడి వద్ద అమ్మవారిని భక్తులు దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా క్యూలైన్లను పటిష్టంగా ఏర్పాటు చేసి అమ్మవారి వేప చెట్టు దగ్గర మొక్కులు తీర్చుకునే భక్తుల కోసం పసుపు కుంకుమ దీపాలు సంబంధించిన పూజా సామాగ్రిని అందుబాటులో ఉంచామని కార్యనిర్వాహక అధికారి తెలిపారు. గతవారం కంటే భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు ఉన్నందున సీఐ ధనుంజయ్ రావు ఆధ్వర్యంలో మక్కువ సబ్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి పర్యవేక్షణలో 150 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశారు. అలాగే సాలూరు పార్వతీపురం విజయనగరం డిపోల నుండి బస్సులను భక్తుల సౌకర్యార్థం తిప్పనున్నారు. ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఆరాధ్య దేవత సౌకర్యాలు భక్తులకు వాటర్ ప్యాకెట్లు ఉచిత ప్రసాదాలు పులిహార లడ్డూలు అమ్మవారికి అధిక సంఖ్యలో భక్తులు జనావాహి పెరుగుతుండడం విశేషం రెండో వారం మంగళవారం భక్తుల రద్దీ పెరిగింది ఎక్కడికక్కడ మెడికల్ క్యాంపులు తల లీలాలు ఉచిత ప్రసాదాలు పోలీస్ పరీక్ష బందోబస్తు క్యూలైన్ ఏర్పాట్లు ఎక్కడ అవాంతరాలు జరుపుకుంటారు చాలా చక్కగా కార్యనిర్వహణాధికారి సూర్యనారాయణ చాలా బాగా ఏర్పాట్లు చేశారని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు

వైసీపీని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

విశాలాంధ్ర - రామభద్రపురం : రాష్ట్ర ప్రజలందరూ వచ్చే ఎన్నికలలో వైసీపీని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని బొబ్బిలి తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి నాయకులు బేబీ నాయన అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మన భీమిలిలో జరిగిన వైసీపీ సిద్ధం సభ అట్టర్ ఫ్లాప్ అయిందని ఎద్దేవా చేశారు చేశారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుండి ఎమ్మెల్యేలు మంత్రులు జనాలను సమీకరించిన పెద్దగా ప్రజలు ఎవరు ఈ సభకు తరలి రాలేదని అన్నారు. స్కూల్ పిల్లలను, కాలేజీ పిల్లలను ఇబ్బందులు పెట్టి బలవంతంగా కాలేజీలు బస్సులు, పాఠశాలల బస్సులు, ప్రైవేట్ బస్సులు లాక్కొని జనాలను తరలించడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలాగే కొట్టక్కి గ్రామంలో జయహెూ బీసీ సదస్సు లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాన కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయభాస్కర్, కోట సిర్లం సర్పంచ్ శ్రీను ఎంపీటీసీ టు తిరుపతిరావు దితరులు పాల్గొన్నారు.

సత్యం అహింసా మార్గాలే జాతిపిత ఆయుధాలు

మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలో గల కృష్ణ పల్లి గ్రామం బాపూజీ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మాజీ శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా నేడు స్వాతంత్ర సమరయోధుడిగా దేశంపై చెరగని ముద్ర వేసిన గాంధీజీ 1948 జనవరి 30న హత్యకు గురయ్యారన్నారు బాపూజీ చూపిన సత్యం అహింస మార్గాలు భావి తరాలకు బంగారు బాటలుగా నిలిచాయి అన్నారు గాంధీ సిద్ధాంతాలు ఆశయాలు అందరికీ స్ఫూర్తిదాయకం మహాత్ముడు పోరాటం ప్రపంచ మందటికి ఆదర్శమన్నారు సామాన్య కుటుంబంలో జన్మించి మహెూన్నత వ్యక్తిగా అవతరించారన్నారు

నిందితుడికి ఏడేళ్ళ జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధించిన ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు జడ్జి..

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విజయనగరంలోని ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టులో ఎస్సీ నెంబర్ 23/19, క్రైమ్ నెంబరు 102/2019 గల కేసులో నిందితునిపై 307, 452, 354(డి) ఐపీసీ %ఽ% సెక్షన్ 3(2)(వి),3(2)(వీఎ) పీవోఏ యాక్టు కింద సుంకరి బంగారు బుల్లయ్య, తండ్రి అప్పలసత్యం, ఆకులసీతంపేట, వేపాడ మండలానికి చెందిన నిందితునిపై ఎస్.కోట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం నిరూపణ కావడంతో న్యాయమూర్తి సికిందర్ బాషా ముద్దాయికి 7 సంవత్సరాలు జైలు శిక్ష, 20 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళీరావు మంగళవారం సాయంత్రం తెలిపారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున విజయలక్ష్మి వాదనలు వినిపించారు. కాగా ఈ కేసును ఎస్సీ ఎస్టీ సెల్-1 (విజయనగరం) డీఎస్పీ బి.మోహనరావు దర్యాప్తు చేశారని వెల్లడించారు.

క్షేత్ర పర్యటన - నైపుణ్య శిక్షణ

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని మరుపల్లి ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మరియు 9వ తరగతి ఫస్ట్ అండ్ లాస్ట్ మరియు ఆటోమేటివ్ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంగళవారం డిజిటల్ విధానముతో ఫ్లెక్సీ ముద్రణ యంత్రం మరియు బజాజ్ షోరూం నందలి యంత్ర పరికరాల పనితీరు యొక్క ప్రత్యక్ష అవగాహన కొరకు పర్యటించారు ఐటిఆర్సి యుగశక్తి ప్రాజెక్టుల సహాయంతో ఎస్ ఎస్ ఏ నైపుణ్య భారత్ కార్యక్రమంలో డిజిటల్ కమ్యూనికేషన్ ముద్రణ యంత్రం వెహికల్ ఇంజన్ పనితీరు మరియు విడిభాగాల పనితీరు విధానం గూర్చి వివరించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర – తెర్లాం : బాడంగి మండలం తెంటుపలస గ్రామ సమీపంలో ఉన్న కోనేరు పునర్నిర్మాణానికి మంగళవాం శాసన సభ్యులు వారి సోదరులు శంబంగి వేణు గోపాల నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కన్వీనర్ మరిపి శంకరరావు, తెంటు రామరావు, తెంటు సత్యనారాయణ,ఆవు సత్యనారాయణ, తెంటు రమేష్, తెంటు గౌరునాయుడు ఉడమల కాశినాయుడు, ఎంపిడిఓ, ఎపీఎం గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలు స్ఫూర్తిదాయకం : పలువురు వక్తలు

విశాలాంధ్ర – విజయనగరం టౌన్ : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు భావితరాలకు ఆదర్శప్రాయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయం వద్దనున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల సేవలను నిరంతరం మననం చేసుకోవడం ఎంతో అవసరం అన్నారు.దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన ఎంతోమంది మహనీయులు చరిత్రలో నిలిచిపోయారన్నారు. స్వాతంత్ర పోరాటంలో సమరయోధులు చూపిన త్యాగనిరతిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అహింస మార్గంలో స్వాతంత్రం సిద్ధింపజేసిన వైనం చిరస్మరణీయమన్నారు. నగరంలో మూడు లాంతర్ల నుండి సీఎంఆర్ జంక్షన్ వరకు మహాత్మా గాంధీ రోడ్డుగా పిలవబడుతుందన్నారు. ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ వద్ద త్వరలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని నెల్కొల్పుతున్నట్లు చెప్పారు. ఆ ప్రాంతమంతా ఆకర్షణియంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అలాగే నగరంలో అనేక ప్రాంతాలలో మహానుభావులు యొక్క విగ్రహాలను నెలకొల్పామన్నారు. సావిత్రి బాయిపూలే, చత్రపతి శివాజీ, వీరబ్రహ్మేంద్రస్వామి, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ వంటి విగ్రహాలను ఏర్పాటు చేసి స్ఫూర్తిగా నిలపగలిగామని చెప్పారు.బాధ్యతగల శాసనసభ్యుడిగా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నానన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడుతున్నారన్నారు. నగరం అన్ని విధాల అభివృద్ధి చెందాలన్నదే తన అభిమతమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిగంటి శ్రీనివాస్, వెత్సా శ్రీనివాసరావు, కాపుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : మహాత్మా గాంధీ ఆశయాలు గొప్పవని, ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం మహాత్మా గాంధీ తపించారని పేర్కొన్నారు. సత్యగ్రహమే ఆయుధంగా, అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో సమాజ శ్రేయస్సుకు ప్రతీ పౌరుడు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డి.రామచంద్రరాజు, టి.రామకృష్ణ,ఎంటి రాజేష్,ఎల్ .రవితేజ,అడబాల వేంకటేష్ నాయుడు, పి.అభిలాష్,గురజాల వేంకటేష్, ఎమ్.పవన్ కుమార్, గవర శంకర్రావు, హిమంత్, అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు..

విజయనగరం టౌన్ : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ నడకమైదానంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 మాజీ గవర్నర్, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాష్టారు మాట్లాడుతూ అహింసే ఆయుధంగా మలుచుకొని ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, స్వరాజ్యసాధనకు అహింస అనే ఆయుధాన్ని వాడి ప్రపంచానికి దాని ప్రాధాన్యతతను చాటిచెప్పిన ధీశాలి మహాత్మా గాంధీ ఒక్క భారతదేశానికే కాక యావత్తు ప్రపపంచానికే స్ఫూర్తి ప్రధాత అని బాపూజీ సేవలనుగూర్చి కొనియాడారు. మృతువీరుల స్మారకదినోత్సవం కావడంతో క్లబ్ సభ్యులంతా రెండునిమిషాలు మౌనం పాటించారు. క్లబ్ కార్యదర్శి ఐ.వి.ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతి రావు,ఉపాధ్యక్షులు వల్లూరి శ్రీనివాస రావు, క్లబ్ కోశాధికారి ఆర్.సి.హెచ్. అప్పల నాయుడు, క్లబ్ సభ్యులు పైడియ్య, కోట్ల ఈశ్వరరావు,ప్రకాశరావు ఎస్సై,పి.అప్పలరాజు తదితరులు పాల్గున్నారు.

విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతిపిత మహాత్మాగాంధీ త్యాగనిరతిని, అహింసా ధోరణిని, క్రమశిక్షణా ప్రవృత్తిని కొనియాడుతూ ఆయన చిత్రపటానికి ఆర్ద్ర హృదయాలతో పుష్పాంజలి అర్పించడం జరిగింది.తదుపరి మహాత్మా గాంధీ గారి స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ గాంధీజీ నిర్యాణమై దాదాపు 76 సంవత్సరాలయిన తర్వాత కూడా ఆయన స్ఫూర్తిని జ్ఞప్తికి తెచ్చుకొని సీతం విద్యార్థినీ విద్యార్థులు ఆచరించడానికి సిద్ధం కావడం ఎంతో హర్షణీయమని అన్నారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ద్వివేదుల వెంకట రామమూర్తి, గ్రంథాలయాధికారిని డాక్టర్ లెంక సత్యవతి, వివిధ విభాగాధిపతులు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మెంటాడ : మండలకేంద్రంఅయిన

మెంటాడ సచివాలయం ఆవరణలో మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి గండ్రేటి అప్పలనాయుడు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. అలాగే సహాయ నిరాకరణోద్యమం, చరపారన్ ఉద్యమం, దండి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, దక్షిణాఫ్రికా లో భారతీయుల తరుపున పోరాటం గూర్చి వివరించారు.ఈ కార్యక్రమం లో గ్రామసర్పంచ్ రేగిడి రాంబాబు,విగ్రహాల దాత ముగడ లింగేశ్వర రావు, విశ్రాంత ఉపాధ్యాయులు మండల తిరుపతిరావు, సచివాలయం కార్యదర్శి రామనాథ్, రెగ్యులర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొర్లె అప్పలనాయుడు, సచివాలయం సిబ్బంది, విధ్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం : జాతిపిత మహాత్మా

గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మాజీ మంత్రివర్యులు జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ మండల పార్టీ అధ్యక్షులు మూనకాల జగన్నాథ రావు లు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పడాల శరత్ చింత పైడితల్లి గేదెల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం : మండలంలో శ్రీ వెంకటేశ్వర

జూనియర్ కళాశాలలో ఈరోజు అనగా జనవరి 30 తేదీన మహాత్మ గాంధీజీ గారి వర్ధంతి సందర్భంగా ఆయనకు సంతాపం తెలియజేసి, గాంధీజీ గారు స్వాతంత్రోద్యమంలో ఆయన యొక్క విజయాలను మరియు ఉద్యమంలో ఆయస యొక్క పాత్రను ఒకసారి గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అయినా మంగారత్నం గారు, కళాశాల ప్రిన్సిపల్ తిరుపతి రావు తెంటు రామారావు గారు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : జాతిపిత

మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఎస్.కోట మండల అధ్యక్షుడు గడి బంగారు నాయుడు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ పార్క్ ఆవరణలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడి బంగారు నాయుడు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పూడి శ్రీనివాస్, నియోజకవర్గ సమన్వయ సభ్యులు హెచ్.నానాజి, మెంటాడ అప్పారావు, జిల్లా ఆదివాసి సంఘ అధ్యక్షులు చీమల అచ్చిబాబు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం : మహాత్మా గాంధీ 76వ వర్ధంతి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. జాయింట్ కలెక్టరు ఆర్. గోవిందరావు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్

మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ అని తెలిపారు. తన తుది శ్వాస వరకు శాంతి, అహింసా మార్గాలను ప్రచారం చేశారన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలని కోరుకున్నారని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, గ్రామాలు స్వయంసమృద్ధి సాధించాలని ఆకాంక్షించారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను మనం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, కెకెఆర్.సి ఎస్.డి.సి జి. కేశవనాయుడు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఉమా మహేశ్వర రావు, సూపరింటెండెట్లు జి. శ్రీరామ్మూర్తి, రమణమ్మ, రవి ఇతర సిబ్బంది పాల్గొని గాంధీకి నివాళులర్పించారు.

శృంగవరపుకోట : ఎస్.కోట

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎస్.కోట పట్టణంలోని గాంధీ పార్కు వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హెచ్.నానాజీ, సభ్యులు కొదేటి మూర్తి, తోట శీనయ్య, రేపాక రమణయ్య శెట్టి, హనుమాలశెట్టి సత్యారావు, కొనగళ్ల శ్రీను తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను వివరించారు.